క్లుప్తంగా

మంత్రి సురేష్‌ను కలిసిన నేతలు



ఆదిమూలపు సురేష్‌తో నేతలు

టంగుటూరు: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్‌ను పార్టీ మండల అధ్యక్షుడు సూదనగుంట శ్రీహరిరావు, నాయకులు వల్లంరెడ్డి రమణారెడ్డి, నీరుకొండ సింగయ్య ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ మండల సమావేశం

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ మండల సమావేశం సోమవారం స్థానిక వైఎస్సార్ భవన్‌లో నిర్వహించనున్నట్లు పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి తెలిపారు. సమావేశానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన దద్దాల నారాయణ యాదవ్ హాజరవుతారన్నారు. సమావేశానికి జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నేడు సర్వసభ్య సమావేశం

ఉలవపాడు: స్థానిక అంబేడ్కర్ అసోసియేసన్ సర్వసభ్య సమావేశం సోమవారం జరుగుతుందని ఆ శాఖ కార్యదర్శి సుదర్శి గోపి తెలిపారు. సాయంత్రం 7 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. స్థానిక అంబేడ్కర్ ఆడిటోరియంలో నిర్వహించే సమావేశానికి సర్వసభ్యులంతా హాజరుకావాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ కమిటీకి సంబంధించి చర్చిస్తామన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్‌హెచ్‌ఓ ఎ.మల్లికార్జున తెలిపారు. మండలంలోని అన్నెబోయినపల్లె వద్ద ఉన్న మన్నేరు వాగు నుంచి ఆదివారం తెల్లవారుజామున ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ పేర్కొన్నారు.

నేరేడుపల్లిలో కార్డన్ సెర్చ్



నేరేడుపల్లిలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

పీసీపల్లి: ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని నేరేడుపల్లి ఎస్సీ కాలనీలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం స్థానికులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కొత్తగా అనుమానితులకు ఆశ్రయం ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను పోలీసులకు తెలియజేయాలన్నారు. ఎస్సై జి.కోటయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బత్తుల అశోక్ కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు



బత్తుల అశోక్ కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్న దాసు శ్రీనివాస్

సింగరాయకొండ: ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులైన దాసు శ్రీనివాస్‌కి తనకి పదవి రావటానికి కారకులైన రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డికి ఆదివారం ధన్యవాదాలు తెలిపి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో శీలం రాము, చుక్కా కిరణ్ కుమార్, మిరియం వెంకటేశ్వర్లు, సోమవరపు బాలకృష్ణారెడ్డి, సింగయ్య, ఉజ్వల్, తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ నంబర్ కేటాయించాలి

ఒంగోలు: ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు జెడ్పీ సీఈఓ ప్రావిడెంట్ ఫండ్ నెంబర్ కేటాయించాలని ఏపీ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోడూరి వెంకట్రావు, సీహెచ్ ప్రభాకరరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జీఓ నంబర్ 50 ప్రకారం ఆస్తులతో సహ కేవలం ఉపాధ్యాయులను మాత్రమే ప్రభుత్వ పాఠశాలలకు కౌన్సెలింగ్ ద్వారా జిల్లా పరిషత్, మండల పరిషత్ , మున్సిపల్ పాఠశాలల్లో 215 మంది చేరారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సంబంధిత ప్రొసీడింగ్స్ ఉత్తర్వులు జారీ చేసినా ఉపాధ్యాయుల వద్ద నుంచి జెడ్పీ కార్యాలయ సిబ్బంది దరఖాస్తు స్వీకరణకు జాప్యం చేస్తున్నారన్నారు. కనుక జెడ్పీ సీఈఓ స్పందించి పీఎఫ్ అకౌంట్ ఓపెన్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

కనిగిరిపై మళ్లీ జెండా ఎగరేద్దాం



వెలిగండ్లలో ఎంపీటీసీని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నారాయణ యాదవ్



వైఎస్సార్ సీపీ నియోజకవర్గఇన్‌చార్జి దద్దాల నారాయణను సన్మానిస్తున్న తమ్మినేని సుజాతరెడ్డి, కొత్తూరు నాయకులు

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదివారం పట్టణంలోని పలువురు పార్టీ నేతలు, నాయకులతో భేటీ అయ్యారు. పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి, 7వ వార్డు కౌన్సిలర్ తమ్మినేని సుజాతారెడ్డిని, వార్డులోని నేతలను, దివంగత మాజీ ఎమ్మెల్యే భూతలపల్లి రామసుబ్బారెడ్డి కుమారుడు, మాజీ ఎంపీటీసీ భూతలపల్లి మాలకొండారెడ్డిని, పట్టణంలో పలువురు ప్రముఖులను, నేతలను కలిసి వారి మద్దతు కోరారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. తొలుత దద్దాల నారాయణను పార్టీ నేతలు సన్మానించారు. జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఓకేరెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి, దద్దాల రాములు, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి ఉన్నారు.

వెలిగండ్ల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసేందుకు మనమంతా కలిసికట్టుగా పనిచేద్దామని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని మొగళ్లూరు, వెలిగండ్లలో పలువురు నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనర్, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వరరెడ్డిని కలిశారు. మండలంలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. వైఎస్సార్ సీపీ బలోపేతానికి మనమంతా కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. గత ఎన్నికల్లో కంటే ఈసారి ఎన్నికల్లో వెలిగండ్ల మండలంలో అత్యధిక మెజార్టీ సాధించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. మొగళ్లూరులో మాజీ జెడ్పీటీసీ సభ్యులు చల్లా సురేంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. దద్దాల నారాయణయాదవ్ వెంట

జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పీసీపల్లి నాయకులు ఓకే రెడ్డి, వెలిగండ్ల నాయకులు కటికల వెంకటరత్నం, రామన భాస్కర్‌రెడ్డి, మేడం ఆదిరెడ్డి, యెలికె రమణయ్య, ఆవుల నారాయణరెడ్డి, తమ్మినేని శివరామిరెడ్డి, కేలం శేఖర్, పాణ్యం మురళి, గోపాలరెడ్డి, గంజి రవీంద్రరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, దద్దాల రాములు, మారం వెంకటేశ్వరరెడ్డి, గూడూరి అనీల్, బత్తుల కృష్ణారెడ్డి, నన్నసాని నారాయణ , మహాలక్ష్మయ్య పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి



తురకపల్లిలో కులగణన సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న కులగణన సర్వే పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు అన్నారు. మండలంలోని సీతారాపురం సచివాలయ పరిధిలో తురకపల్లి, సీతారాపురం, దేవిరెడ్డివారిపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న కులగణన సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సర్వే సిబ్బందికి అన్ని వివరాలు చెప్పి సహకరించాలన్నారు. సర్వే సిబ్బంది ఇంటి వద్దకు వెళ్లినప్పుడు సర్వేకు సంబంధించిన అన్ని వివరాలు అడిగి తెలుసుకొని ఎటువంటి తప్పిదాలు జరగకుండా పారదర్శకంగా చేపట్టాలన్నారు. సర్వేలో ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహానివేదన



మహానివేదనతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, కమిటీ, ఈఓ, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన అర్చకులు మహంకాళి ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు చేశారు. గోవుకు శాస్త్రోక్తంగా గోపూజ నిర్వహించారు. అనంతరం భజంత్రీల మేళతాళాలనడుమ మహా నైవేద్యంతో ఆలయంచుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, ముడుమాల నారాయణరెడ్డి, మధుసూదన్, సుబ్బరాయుడు, నాగరాజు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

భైరవకోనలో ప్రముఖుల పూజలు



భైరవకోనలో పూజల్లో పాల్గొన్న ఆంధ్రకేసరి యూనివర్సిటీ వీసీ దంపతులు, ప్రముఖులు

సీఎస్‌పురం(పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక కేంద్రం భైరవకోనను ఆంధ్రా యూనివర్శిటీ వైస్‌చాన్స్‌లర్ ఎం అంజిరెడ్డి దంపతులు, శ్రీహరికోట అసిస్టెంట్ సైంటిస్ట్ డీవీ రావు దంపతులు, పలువురు ప్రముఖులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా త్రిముఖ దుర్గాదేవి, భైరవేశ్వరస్వామి, నగరేశ్వర ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముందుగా వారు జలపాతాన్ని సందర్శించారు. డీఈఈ పి.రాజన్న, మద్దుల శ్రీనివాసులు, ఎన్. వెంకటేష్, ఆర్.నాగరాజు, కార్యక్రమంలో అర్చకులు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

నీటి నిల్వ ట్యాంకు ఏర్పాటుకు భూమిపూజ



నీటి నిల్వ ట్యాంకుకు భూమిపూజ చేస్తున్న ఆలయ చైర్మన్, ఈఓ

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో లక్ష లీటర్ల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మింప తలపెట్టిన నీటి నిల్వ ట్యాంకుకు ఆదివారం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ఈఓ మాట్లాడుతూ ఆలయంలో ఆదివారంతో పాటు నిత్యం వేలసంఖ్యలో భక్తులు సందర్శించడంతోపాటు, ఆలయ ప్రాంగణంలో నిర్మించిన భక్తుల వసతి గదులకు నీటి సరఫరా, ఇతర నీటి అవసరాలకు కొత్తగా నీటి నిల్వట్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నీటినిల్వ ట్యాంకు దాతలసాయాన్ని వారు కొనియాడారు. కొమ్మినేని వెంకట్రావు, ముడుమాల నారాయణరెడ్డి, బయసాని మధుసూదన్, సుబ్బరాయుడు, సాంబశివరెడ్డి, భక్తులు, దాతలు పాల్గొన్నారు.

చేతివృత్తులతో ఆర్థికాభివృద్ధి



కొత్తపట్నంలో కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వాయిల మోహన్‌రావు

కొత్తపట్నం: చేతివృత్తులతో మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని మాజీ ఎంపీపీ వాయిల మోహన్ రావు అన్నారు. మాగుంట చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సహకారంతో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాగుంట వారి సహకారంతో ఇప్పటికే ఈతముక్కలలో గత ఏడాది కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. మహిళలు ఉత్సాహంగా శిక్షణలో పాల్గొనాలన్నారు. శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూగ వెంకటేశ్వర్లు, గౌరవరపు శివాజీ, మోటుపల్లి యానాది, నక్కన కోటయ్య, తంబి వెంకటేశ్వర్లు, మేడా శ్రీనివాసరావు, రామలింగం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీసీ కార్యకర్తల పరిచయ సమావేశం

మద్దిపూడి: మండల కేంద్రమైన మద్దిపూడి వ్యవసాయ కార్యాలయ ఆవరణంలో నేడు సాయంత్రం 3 గంటలకు వైఎస్సార్‌సీసీ కార్యకర్తల పరిచయ సమావేశం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు, దొద్దాలి మల్లికార్జున, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర పురపాలక, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొంటారన్నారు. మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని కోరారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

కందుకూరు రూరల్: వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత చెక్కులను పొదుపు సంఘాలకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సోమవారం పంపిణీ చేస్తారని ఏపీఎం శ్రీనివాసులు తెలిపారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయం వద్ద ఆసరా చెక్కులు పంపిణీ చేస్తారని చెప్పారు. కార్యక్రమానికి పొదుపు సంఘాల అధ్యక్షులు, లీడర్లు పొదుపు మహిళలు హాజరుకావాలని ఏపీఎం కోరారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కందుకూరు: ల్యాండ్ టైటలింగ్ యాక్టును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి ఫిబ్రవరి 7వ తేదీ వరకు విధులు బహిష్కరించనున్నట్లు న్యాయవాద సంఘ అధ్యక్షుడు ఎం మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆందోళనల్లో భాగంగా స్థానిక కోర్టు బిల్డింగ్ ఆవరణలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆందోళనలకు ప్రజా సంఘాలు, మేధావులు, రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

నేడు 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

సింగరాయకొండ: మూలగుంటపాడు శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు విజయ సాధన పదో తరగతి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన సదస్సు, ఉచిత పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ హాజరవుతారు. మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నాలన్నారు.

ఫోన్ పక్కన పడేసి పుస్తకాలు చదవండి



పిల్లలతో కథల చదివిస్తున్న ఉపాధ్యాయుడు జాలాది మోహన్

ఒంగోలు టౌన్: ఫోన్ పక్కన పడేసి పుస్తకాలు చదివితే మెదడు క్రియాశీలకంగా తయారవుతుందని, ఆలోచనా శక్తి పెరుగుతుందని బహుజన ఉపాధ్యాయ సంఘ నాయకుడు జాలాది మోహన్ అన్నారు. ఆదివారం జిల్లా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు నీతి కథలను బోధించిన తరువాత వారితో కథలు, ఇంగ్లిష్ రైమ్స్ చెప్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పుస్తకాలు మెదడును చురుగ్గా ఉంచుతాయన్నారు. పుస్తకాల్లో ఉన్న విషయాలను ఆకళింపు చేసుకునేందుకు తలిదండ్రులు సహకరించాలని సూచించారు. ప్రతి రోజు తలిదండ్రులు పిల్లలతో కొద్ది సమయం గడపాలని, వారితో మనసువిప్పి మాట్లాడాలని చెప్పారు. తద్వారా పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, చదువులు, ఆటల్లో రాణిస్తారని చెప్పారు. పుస్తకాలను చదవడం వల్ల కొత్త కొత్త పదాలు, సరికొత్త అర్థాలు తెలుస్తాయన్నారు. దేశాలు, ప్రాంతాల మధ్య జరిగిన ఘర్షణలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అనేకం తెలుస్తాయన్నారు. పిల్లలు టైమ్ మేనేజ్‌మెంట్‌ను అలవాటు చేసుకోవడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి చెప్పారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. కె.సంపూర్ణమ్మ, ఎస్ అనిల్ కుమార్, శైలీ, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

పోలేరమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు



పొంగళ్ళు పెట్టి తప్పెట్లు తాళాలతో మెక్కులు తీర్చుకుంటున్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లి పోలేరమ్మ దేవాలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలేరమ్మను దర్శించుకొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ అభిషేకాల అనంతరం పోలేరమ్మను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు జంతు బలులిచ్చి, ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు పెట్టారు. తపెట్లు తాళాలతో భక్తి పారవశ్యంతో పూనకాలుతో భక్తులు మెక్కులు తీర్చుకున్నారు. భక్తులు కుంకమ పూజ, గోత్రనామార్చనలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఈఓ రావెళ్ళ శివశంకర్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చలో ఢిల్లీ జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఎంఎం నాయకులు

కందుకూరు: ఈవీఎం మిషన్లను వ్యతిరేకిస్తూ భారత్ ముక్తి మోర్చా ఆద్వర్యంలో ఈనెల 31న ఢిల్లీలోని ఎన్నికల కమీషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గద్దం వెంకట్రావ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఛలో ఢిల్లీ వాల్‌పోస్టర్‌ను స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈవీఎం మిషన్లను వ్యతిరేకిస్తూ దశలవారీగా ఉద్యమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 31న ఢిల్లీలో ఎన్నికల సంఘం కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ప్రపంచ దేశాలన్నీ ఈవీఎంలను నిషేధిస్తే భారతదేశం ఈవీఎంలను ఎందుకు ఉపయోగిస్తుందని ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణకు ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్లను ఉపయోగించాలని డిమాండ్ చేశారు. బీఎంఎం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు జహీర్, కొప్పోలు ధనుంజయరావు, ఫైరోజ్, మెండా నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్ విజేతలు

కనిగిరి రూరల్: పట్టణంలోని కేటీఆర్ స్కూల్ ఆవరణలో శ్యామల కాశిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్టులో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు సుమారు 500 మంది పాల్గొన్నారు. టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా మొదటి బహుమతి రూ.15వేలు బి.చేతన్‌రెడ్డి(జెడ్పీ ఉన్నత పాఠశాల, సి. నాగులవరం), ద్వితీయ బహుమతి రూ.12వేలు, ఎస్ బెస్లీ (జెడ్పీ ఉన్నత పాఠశాల మొహ్మదాపురం), తృతీయ బహుమతి రూ. 10 వేలు ఎస్ హర్షా(ఏపీ మోడల్ స్కూల్ కనిగిరి), నాల్గవ బహుమతి రూ.7 వేలు, జె.మేరి జాస్మిన్ (జెడ్పీ ఉన్నత పాఠశాల మొగుళ్లూరు), ఐదో బహుమతి రూ.5వేలు పి.స్నేహ (జెడ్పీ ఉన్నత పాఠశాల వెలిగండ్ల) వచ్చినట్లు ఫౌండేషన్ అధినేత శ్యామ కాశిరెడ్డి తెలిపారు. విజేతలకు మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎంఈఓ యు నారాయణరెడ్డి, హెచ్‌ఎంల సంఘ జిల్లా కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం ఆలయ పాలక మండలి నియామకం



మంత్రి సురేష్ నుంచి నియామకపత్రం అందుకుంటున్న ఇమ్మడిశెట్టి సుబ్బారావు

త్రిపురాంతకం: త్రిపురాంతకేశ్వరస్వామి దేవస్థానం నూతన ట్రస్ట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ నుంచి ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు ఆదివారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆయన వెంట ఈఓ చెన్న కేశవరెడ్డి ఉన్నారు. సుబ్బారావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వెంకటస్వామికి ఘన నివాళి



కామ్రేడ్ వంకాయలపాటి వెంకటస్వామి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

మద్దిపూడి: ప్రజా వైద్యశాల స్ఫూర్తితో గ్రామానికి వెంకటస్వామి చేసిన సేవలు మరువలేనివని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో వృద్ధాప్యంతో మృతి చెందిన కామ్రేడ్ వంకాయలపాటి వెంకటస్వామి (80) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ 1970 దశకంలో గ్రామంలో ప్రభుత్వ ఆర్ఎంపీగా వైద్యసేవలు అందించారన్నారు. ఉమ్మడి కమ్యూనిస్ట్ పార్టీలో ఉంటూ గ్రామ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేస్తూ 3 సార్లు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామంలోని పంట పొలాలకు రహదారులు నిర్మించి, నిస్వార్థ సేవలందించారని కొనియాడారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఎం. రమేష్, జాలా అంజయ్య, వంకాయలపాటి శ్రీనివాసరావు, రేగుల వీరనారాయణ, ఎం. వెంకయ్య, డి. రమాదేవి, తులసీదాస్, దేవరపల్లి సుబ్బారెడ్డి, ఎం. కోటయ్య బి. రమేష్, సయ్యద్‌హనీఫ్ పాల్గొన్నారు.

నేడు ఎస్ఎన్‌పాడులో మంత్రి పరిచయ కార్యక్రమం

చీమకుర్తి: సంతనూతలపాడులో సోమవారం సాయంత్రం 3 గంటలకు స్థానిక నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మంత్రి మేరుగు నాగార్జున పరిచయ కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ, జెడ్పీటీసీతో పాటు మండలంలోని అందరు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొనాల్సిందిగా చెంచిరెడ్డి విజ్ఞప్తి చేశారు.